జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : జగనన్న కాలనీలలో నీళ్లు ఇచ్చేందుకు నిధుల లేవు గాని ఆర్చిల నిర్మాణంకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుండటం దారుణమని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్త సిపిఐ పోరుబాటలో భాగంగా 5వ రోజు కడప శాటిలైట్ సిటీ జగనన్న లేఅవుట్ కాలనీలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వారి వద్ద నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ నగరానికి సుదూరంగా ఉన్న జగనన్న కాలనీలలో నీళ్లు, రోడ్లు, రవాణా, విద్యుత్ తదితర మౌలిక వసతులను కల్పించకుండా, పెరిగిన ధరల కనుగుణంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వకుండా కాలనీల ముఖద్వారంలో పెద్ద పెద్ద ఆర్చీల నిర్మాణానికి జిల్లాకు 50 కోట్లు నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. కాలనీలలోప్రభుత్వం నిర్దేశించిన దాదాపు 18 రకాల మౌలిక వసతులకు వెంటనే నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టాలన్నారు. కాలనీలలో మౌలిక వసతులు కల్పించకుండా ఇల్లు కట్టుకోవాలంటూ లబ్ధిదారులపై ఒత్తిడి తేవడం సిగ్గుచేటన్నారు. శాటిలైట్ సిటీ వద్ద ఉన్న జగనన్న లేఔట్‌లో ఒక మూలన కేటాయించిన గిరిజన కుటుంబాలకు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించ కుండా సంబంధిత అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. సొంతింటి నిర్మాణ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట కార్యక్రమం చేపట్టామ న్నారు. ఫిబ్రవరి 6న కలెక్టరేట్ ముట్టడి, ఫిబ్రవరి 22న చలో విజయవాడ కార్యక్రమాల్లో లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సి. సుబ్రహ్మణ్యం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి యు. మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు టక్కోలి మనోహర్ రెడ్డి, చెంచయ్య, జయన్న, మల్లికార్జున, అంకుశం, భాగ్యలక్ష్మి, నాగరాజు, భరత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో బీసీ కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలు

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ పాలనతో బీసీ కోర్పోరేషన్ల పదవులు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకు మాత్రం 56బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, అందుకు 56 మందిని చైర్మన్లుగా మరో 672 మందిని డైరెక్టర్లుగా నియమించారన్నారు. కానీ నిధులు, విధులు మాత్రం ఏ మాత్రం అప్పగించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ, టీడీపీలు బీసీల పట్ల కపటప్రేమ చూపిస్తున్నాయని వాపోయారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండదు అన్న మాట ఎంత నిజమో బీసీ కార్పొరేషన్లలో నిధులు ఉండవనే మాట అంతే నిజమన్నారు. బీసీల పాలిట కాంగ్రెస్‌పార్టీ మాత్రమే నిజమైన నేస్తమన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వట్టిమాటలు కట్టిపెట్టి బీసీ కార్పొరేషన్లకు నిధులు, విధులు అప్పగించాల్సిందిగా ఆయన సూచించారు.

విజయమ్మ వ్యాఖ్యలు హర్షణీయం: పాదయాత్రలకు అనుమతి ఇవ్వకుండా తిరస్కరించడం తాను ఎక్కడా చూల్లేదని, ఇంత వరకు ఏ ప్రభుత్వం కూడా ఇంత వరకు అనుమతించకుండా ఉండలేదని ప్రభుత్వాలు ప్రతిపక్షాలను గౌరవించినప్పుడే మంచిపేరు వస్తుందని సీఎం జగన్‌రెడ్డి తల్లి, వైసీపీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ చేసిన వ్యాఖ్యలు హర్షణీయమని డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు.

నారా లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బద్వేలు : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ ఐటి శాఖ మంత్రి తెలుగు దేశం పార్టీ యువ నేత నారా లోకేష్ ఈనెల 27న చిత్తూరు జిల్లా నుండి ఇచ్చాపురం వరకు యువ గళం పేరిట చేపట్ట పోతున్న పాదయాత్ర లో యువకులు నిరుద్యోగులు తెలుగు యువత కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ భాషా కోరారు. ఆదివారం సిద్ధవటం రోడ్ లోని మసీదు రూములలో ఉన్న కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత అధికార పార్టీ వైసిపి అరా చక పాలన కొనసాగిస్తుందని యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా దాదాపు అన్ని నియోజకవర్గాలలో పర్యటిస్తూ చేపట్టబోయే మహాపాదయాత్రను యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొత్తపు ముని రెడ్డి, అమ్మవరం పెద్ద సుబ్బారెడ్డి, మల్లయ్య, వాల్తాటి దానం, రఫీ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులకు అదనపు సాయం అందించాలి: సీపీఐ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులో జగనన్న లేఅవుట్ కాలనీలో నిర్మితమవుతున్న పక్కాగృహాలకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న రూ. 1.80 లక్షలతో సంబంధం లేకుండా మరో రూ.5లక్షలు లబ్ధిదారులకు ఆర్థికసాయం అందించాలని సీపీఐ ప్రతినిధుల బృందం డిమాండ్ చేసింది. ఆదివారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రాధాకృష్ణ, మండల అధ్యక్షు లు జగన్ మోహన్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు రాంబాబు, షరీఫ్, రవి, చిరం జీవి, బాష తదితరులతో కూడిన ప్రతినిధుల బృందం గృహ నిర్మాణాలను సందర్శించింది. వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు కొంతమంది లబ్ధిదారులతో రూ.35వేల వంతున స్వీకరించి స్లాబ్ వరకు మాత్రమే పూర్తి చేసి ఇస్తామని చెప్పడం ఏ మేరకు సబబని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం ద్వారా అందే సాయం కాకుండా మరో రూ.3నుంచి రూ.4లక్షల మేర ఖర్చవుతోందని వారు గుర్తుచేశారు. ఈ విషయాన్ని గుర్తించి గృహ లబ్ధిదారులకు అదనపు సాయం అందించేం దుకు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు.

పూర్వపు విద్యార్థుల సందడి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె తలిశెట్టి సుబ్రమణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వపు విద్యార్థులు సందడి చేశారు. 1986-87బ్యాంచ్‌కి చెందిన కేశవ, ప్రతాప్‌రెడ్డి, నిచ్చెనమెట్ల కృష్ణకిశోర్‌ల ఆధ్వర్యంలో అప్పటి పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు. వీరందరూ చాలా కాలం తర్వాత ఒకే చోట చేరి అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో విద్యా బుద్ధులు నేర్పిన గురువులు పుల్లారెడ్డి, ఉషారాణి, వెంకటలకుమ్మ, వెంకట్రామిరెడ్డి, లక్ష్మి నారాయణ, ఆదినారాయణలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జడ్పీ హై స్కూల్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి హాజరయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.... చాలా ఆనందంగా గడిపారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడి తిరిగి 37 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సందర్భంగా మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. .అనంతరం పూర్వ విద్యార్థులందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడా శ్రీనివాసులు, అల్లబకాశ్, శ్రీకాంత్,సుబ్బారావు,శర్మ, మునీర్,శుభాన్,షేక్షావలి, శేషారెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సైకో పోవాలి సైకిల్ రావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని 4వ డివిజన్ రాష్ట్ర బెస్తసాధికార కమిటీ కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, వార్డ్ టిడిపి ఇన్చార్జ్ సానపు రెడ్డి సాయి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వివిఎస్ అమీర్ బాబు, నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకోండారెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసాడని, రోజు ప్రతి నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అసమర్థ సీఎం వెంటనే దిగిపోవాలని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, రాష్ట్ర నాయకులు మాసా కోదండరామ్ సి.యస్.నాసర్ ఆలీ, పోన్నోలు రాంప్రసాద్ రెడ్డి, వరప్రసాద్, మాసాపేట శివ, నబికోట్ శ్రీనివాసులు, మేకల వేంకటెష్ యాదవ్, బుర్రి రెడ్డేయ యాదవ్, కోండా సుబ్బయ్య వార్డు ఇన్చార్జులు కోండ్రెడ్డి జనార్దన్ రెడ్డి,గాజులపల్లి రాఘవ, శ్రీనివాసులు, మురికినాటి సునీతా, రామాంజనేయులు, నాదెడ్ల దస్తగిరి, కొమ్మలపాటి ఛక్రీ, సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థిని ఆదుకోవడం ప్రశంసనీయం

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి బోర్డు రాష్ట్ర డైరెక్టరు మరకా శివకృష్ణారెడ్డి పేద విద్యార్థి పట్ల వ్యవహరించిన మానవత్వం ప్రశంసనీయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కొనియాడారు. పేద విద్యార్థి వికలాంగుడి చదువు ఆగిపోకుండా కొనసాగిం చాలంటూ అందజేసిన రూ.10వేల ఆర్థికసాయాన్ని ఆదివారం పులివెందుల పట్టణంలో ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరకా సేవా స్ఫూర్తిని మనస్ఫూర్తిగా అభినందిస్తునట్లు వెల్లడించారు. అందరూ మరకాను ఆదర్శంగా తీసుకుని, నిరుపేదలు , వికలాంగులు, అనాధల విద్యాభివృద్ధికి, పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ముందుకువచ్చి అందరూ జగనన్న స్ఫూర్తితో సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి మాట్లాడుతూ తొండూరు మండలం గంగనపల్లె గ్రామానికి చెందిన నల్లమేకల హరికృష్ణ అనే నిరుపేద వికలాంగుడైన విద్యార్థి గతయేడాది ఆంధ్రప్రదేశ్ పీజీ సెట్ ప్రవేశ పరీక్షలో ఆంగ్ల విభాగంలో దివ్యాంగుల కేటగిరిలో రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంకు సాధించారన్నారు. చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో, తల్లి కూలి పనులకు వెళ్లి కుటుంబ పోషణ భారం మోయాల్సిన తరుణంలో తన కుమారున్ని చదివించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో మెరిట్ విద్యార్థి చదువును అర్ధాంతరంగా ముగించాలని నిర్ణయానికి వచ్చారన్నారు. ఈ విషయాన్ని ప్రముఖ వేముల మండల వైసీపీ సీనియర్ నాయకుడు పిసిబి రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి యాదవ్ దృష్టికి తీసుకు వెళ్ళడంతో , ఆయన వెంటనే స్పందించి, గత ఏడాది కడప ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారన్నారు. ఈ ఆర్థిక సాయంతో ఆ విద్యార్థి గత ఏడాది తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇంగ్లీష్ విభాగంలో అడ్మిషన్ పొందరాన్నరు. ఈ ఏడాది రెండవ సంవత్సరం కళాశాల ఫీజు కోసం విద్యార్థి శివకృష్ణారెడ్డి ముందుకు వచ్చి రూ.10వేలు ఆర్థికసాయాన్ని అందించిఔదార్యాన్ని చాటుకోవడం గొప్ప విషయమన్నారు. సీఎం జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల స్ఫూర్తితో ప్రతిభావంతులైన విద్యార్థులకు తన వంతు చేయూతనందిస్తానని శివకృష్ణారెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

పేదలకు భూములు చూపాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని అసైన్డ్‌మెంట్ లబ్ధిదారులకు సర్వేచేసి భూములు చూపించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2006, 2007 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి భూ పంపిణీలో భాగంగా మండలంలోని అర్హులైన పేదలకు అసైన్డ్‌మెంట్ ద్వారా దాదాపు 2500ఎకరాలు భూపంపిణీ చేశారని అన్నారు. నేటికి 15సంవత్సరాలు గడిచిన దాదాపు 1200ఎకరాల భూమిని లబ్ధిదారులకు సర్వేచేసి చూపించడం లేదని వారు ఆరోపించారు. పేదలు కూడ తమకు భూములు వచ్చాయన్న సంగతి మరిచిపోతున్నారని వారు ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటి సమావేశాలు నిర్వహించే ఆలోచనలు చేస్తుందని ఈలోనపు గత లబ్ధిదారులకు భూములను సర్వేచూసి చూపించాలని వారు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఆందోళనకు సిద్ధం అవుతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటి సభ్యులు గోవింద్, మండల నాయకులు రమణయ్య, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా టీడీపీ కార్యాలయంలో కడప జిల్లా తెలుగు యువత అధ్యక్షప్రధాన కార్యదర్శుల అధ్యక్షతన జరిగిన కడప పార్లమెంటు తెలుగు యువత నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా యువగళం పోస్టర్ను ఆవిష్కరించి ఈనెల 27 నుంచి నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్రకు కడప జిల్లా తెలుగు యువత నాయకులందరూ ప్రతి ఒక్కరూ వారి వారి బాధ్యతగా పాదయాత్ర కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమానికి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని తెలుగు యువత జిల్లా నాయకులకు తెలిపారు. అనంతరం కడప శ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 400 రోజులు నాలుగు వేల కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేయాలని నారా లోకేష్ పేరు మీద విజయ దుర్గా దేవి అమ్మవారి ఆలయంలో అర్చన కార్యక్రమం చేసి అనంతరం 108 టెంకాయలు కొట్టి విజయ దుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రకు కడప పార్లమెంటు తెలుగు యువత పూర్తిగా పాల్గొంటుందని యువత పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొనే విధంగా ప్రతి ఒక్క తెలుగు యువత నాయకులు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కమిటీ నాయకులు కేకే చౌదరి, జియావుద్దీన్, పార్లమెంట్ కమిటీ నాయకులు నెట్లపల్లి శివరాం, కమలాపురం తెలుగు యువత నాయకులు వెంకట గోపాలకృష్ణారెడ్డి, భాస్కర్ నాయక్, ఎర్రబల్లి చిన్న సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, రామ గంగిరెడ్డి, కడప పార్లమెంట్ కమిటీ నియోజకవర్గ మండల కమిటీ తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

పట్టపగలే దొంగతనాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని మల్లెపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న లింగాలదిన్నె పల్లె గ్రామంలో వరుసగా దొంగతనాలు పట్టపగలే జరుగుతున్నాయి. గత నెలలో ఒక దొంగతనం నిన్నటి రోజున మరో దొంగతనం జోగిరెడ్డి చిన్న పెంచల్ రెడ్డి రోజువారిగా పనుల్లో నిమిత్తం వ్యవసాయ పొలం పనులకు వెళ్లడంతో పనులు ముగించుకొని తిరిగి ఇంటికి రాగానే వస్తువులన్ని చెల్లాచెదురుగా పడి ఉండటంతో గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిరప పంటకు వచ్చిన డబ్బులను రూ.75వేలు, మహిళల ఎండి పట్టీలు, బాండు పేపర్లు తీసుకెల్లినట్లు సమాచారం.

కార్మిక మహా గర్జనకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వాల్‌పోస్ట ర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన కోసం గతంలో 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేలమంది రైతుల త్యాగాలతో, 67 మంది శాసనసభ్యులు, 7 గురు పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో 'ఆంధ్రుల హక్కు- విశాఖ ఉక్కు' సాధించబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా, సొంత గనులు కేటాయించకపోయినా నిర్విఘ్నంగా నడుస్తున్నాయి అన్నారు. నేడు 35 వేలమంది పర్మినెంటు, కాంట్రాక్టు ఉద్యోగులకు, ప్రత్యక్షగా, లక్షమందికి పరోక్షంగా ఉపాధి చూపిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 50 వేల కోట్లు పన్నులు రూపంలో సమకూర్చింది. ఇంత పెద్ద పరిశ్రమలను 5 వేల కోట్ల రూపాయలకు అమ్మాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. బి.జె.పి. ప్రభుత్వం ప్రైవేటీకరి స్తానని తెగేసి చెపుతున్నది. 711 రోజులు పైబడి రిలే దీక్షలు చేస్తున్నప్పటికీ, సిగ్గు, ఎగ్గులేని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయాన్ని తలపెట్టి ప్రజల ఆందోళనలను, నిరసనలను పెడచెవిన పెడుతుందన్నారు. 2023 జనవరి 27న విశాఖలో లక్షమందితో "కార్మిక మహాగర్జన జరుగుతున్నది. ఈ ఉద్యమానికి బాసటగా నిలిచి బి.జె.పి. ప్రభుత్వంపై రణభేరి మోగించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో జనవరి 23,24 తేదీలలో అన్ని రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో సామూహిక దీక్షలు, 25వ తేదీన కడప కలెక్టర్ నిరసన చేసి ప్రభుత్వ కండ్లు తెరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి చేతి వృత్తి సంఘం నాయకులు కేశవ,, ఇన్సాబ్ కార్మిక సంఘాల నాయకులు షేక్ మస్తాన్, ఫిరోజ్, వెంకటేశ్వర్లు, బెల్లం బాషా, శ్రీనివాసులు, ఓబులేసు, రామయ్య, సత్యనారాయణ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నియంత పాలన చేస్తున్న సీఎం జగన్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చట్టాలు ఉల్లంఘిస్తూ నియంత పాలన చేయలేదని విచ్చలవిడి అధికార దుర్వినియోగం చట్టాలను తన చేతిలోకి తీసుకొని నేనే రాజు నాదే రాజ్యమని సీఎం జగన్ వ్యవహారిస్తూ దుర్మార్గ పాలన సాగిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతి ఆమూరి బాలదాసు ఒక ప్రకటన తీవ్రంగా విమర్శించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుర్మార్గుల చేతిలో నుండి రాష్ట్రాన్ని రక్షించాలని ప్రజల హక్కుల కొరకు 4000 కిలోమీటర్లు 400 రోజులు చేపట్టే పాదయాత్ర జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడబోతుందన్నారు. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేహక్కు రాజ్యాంగం కల్పించిందని న్యాయ స్థానాలు కూడా పాదయాత్రలు ఉద్యమాలను అనచి వేయడం చట్ట వ్యతిరేకమైనవిగ తెలియపరిచినా జగన్మోహన్ రెడ్డి మూర్ఖత్వంగా వివరిస్తూ లోకేష్ పాదయాత్రను అడ్డగించాలని పోలీసులు ద్వారా వివిధ ఆంక్షలు విధించడము దుర్మార్గ చర్యని బాల దాసుఅన్నారు. టిడిపి నగర్ ఉపాధ్యక్షులు శివశంకర్ రెడ్డి, మహమ్మద్. మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు ఇమ్రాన్. బీసీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి అశోకకుమార్ పాల్గొన్నారు.

వేగంగా ప్రగతి సాధిస్తోన్న కోఆపరేటివ్ బ్యాంకు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కడప జిల్లా శాఖ మహాజనసభ ఆదివారం కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కేంద్ర కార్యాలయము నందు నిర్వహించారు. ఏపీ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సలహాదారు కామ్రేడ్ వై.ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి రాజేంద్ర కుమార్ ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ వి రాధాకృష్ణమూర్తి టి రామారావు ప్రధాన కార్యదర్శి కె వి ఎస్ రవికుమార్ హాజరయ్యారు. రాధాకృష్ణమూర్తి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చేసిన పోరాటాలు సాధించిన ప్రయోజనాలు సహకార బ్యాంకింగ్ వ్యవస్థ ప్రతిష్ట కోసం చేసిన కార్యకలాపాలను హాజరైన సభ్యులకు వివరించారు. అనంతరం బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ గత రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోనే వేగంగా ప్రగతి సాధించిన బ్యాంకుగా అభివృద్ధి చెందిందని, బ్యాంకు యొక్క రాణి బాకీలు 0.20శాతం మాత్రమే ఉన్నాయని బ్యాంక్ సుదీర్ఘ కాలం తర్వాత లాభాల బాట పట్టిందని ఉద్యోగులందరూ తమ వంతు కృషి చేయాలనిన్నారు.అనంతరం కార్యదర్శి గంటా నారాయణరెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా జరిగిన అసోసియేషన్ కార్యకలాపాలను నివేదికను సభ ముందు ప్రవేశపెట్టగా దానికి హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం రాబోవు మూడు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షులుగా సుధీర్ రెడ్డి కార్య నిర్వాహక అధ్యక్షులుగా చంద్రశేఖర్ కార్యదర్శిగా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా నరేంద్ర రెడ్డి, కోశాధికారిగా వెంకటేశ్వర్లు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అవధూత స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ అవధూత దిగంబర కృష్ణయ్య స్వామి దేవస్థాణ నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డిలు సంయుక్తంగా భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డిలు మాట్లాడుతూ అవధూత కృష్ణయ్య స్వామి ఆలయం నిర్మాణానికి ఈనాడు భూమిపూజ చేస్తున్నాం అన్నారు. గత 30సంవత్సరాలుగా అవధూత కృష్ణయ్య స్వామిగా వెలుగొందారని ఆయనకు ఎంతోమంది భక్తులు ఉన్నారన్నారు. అవధూతగా పేరుగాంచిన ఈయన ఎక్కడైన, ఎవరికైన కనిపించే శక్తిగా వరాలు కురిపించే వ్యక్తిగా ఆశీస్సులు అందించేవారన్నారు. ఏమి ఆశించకుండా వరాలు ఇచ్చే అవధూత కృష్ణయ్య స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో అవధూత కృష్ణయ్య స్వామి దేవస్థానం కమిటి సభ్యులతో పాటు పోరెడ్డి నరసింహారెడ్డి, కెకె ప్రసాద్‌రెడ్డి, పుల్లారెడ్డితో పాటు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కానిస్టేబుల్ ప్రిలిమినరి రాతపరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అన్బురాజన్ తనిఖీ చేశారు. ఆదివారం ఉదయం కానిస్టేబుల్ రాత పరీక్షలు ప్రొద్దుటూరులోని పలు కళాశాలల్లో పరీక్షలు నిర్వహించగా ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అన్బురాజన్ తనిఖీచేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ అన్బురాజన్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని కడప, ప్రొద్దుటూరులోని మొత్తం 71కేంద్రాల్లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరి పరీక్షలు జరుగుతున్నాయని, పకడ్బందిగా భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఎస్ఐ, 10మంది సిబ్బందితో భద్రత ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జిల్లాలోని కడప, ప్రొద్దుటూరులోని పరీక్ష కేంద్రాల్లో 800మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ప్రతి రెండు సెంటర్లకు సీఐ స్థాయిలో, ప్రతి నాలుగు సెంటర్లకు డీఎస్పీ స్థాయిలో ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటుచేశామని, అదేవిధంగా అభ్యర్థులకు రవాణాపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసి అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటుచేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

బిజెపి ప్రైవేటీకరణ విధానాలకు స్వస్తి పలుకుదాం

విశాలాంధ్ర-బద్వేల్ : ఈ నెల 24 తేదీన రెవెన్యూ డివిజన్ ఆఫీసుల వద్ద సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగే దీక్షల వాల్ పోస్టర్ను స్థానిక ఏఐటీయూసీ అనుబంధ సుమో స్టాండ్ నందు ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ నియోజక వర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పివి రమణలు మాట్లాడుతూ బిజెపి ప్రైవేటీకరణ విధానాలకు స్వస్తి పలికి, విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం అని, జనవరి 27న విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనకు మద్దతుగా 24 తేదీన రెవెన్యూ డివిజనల్ ఆఫీసుల వద్ద జరిగే దీక్షను జయప్రదం చేయాలని వారు అన్నారు. 25వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసనలు జరుగుతాయని ఈ నిరసనలకు పార్టీ ప్రజాసంఘాలు ప్రజలు రావాలని వారు పిలుపునిచ్చారు. 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేల మంది రైతుల త్యాగాలతో 67 మంది శాసనసభ్యులు, ఏడుగురు పార్లమెంటు సభ్యులు రాజీనామాలతో ఆంధ్రుల హక్కు విశాఖ హుక్కు సాధించబడిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా సొంత గనులు కేటాయించక పోయిన నిర్విఘ్నంగా నడుస్తు నేడు 35 వేల మంది పర్మనెంటు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రత్యక్షంగా, లక్షమందికి పరోక్షంగా ఉపాధి చూపిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 50 వేల కోట్ల పన్నులు ,ఇతర డివిడెంట్లు రూపంలో సమకూర్చిన కేవలం 5 వేల కోట్ల కేంద్ర మూలధనంతో ఇంత స్థాయికి ఎదిగిన పరిశ్రమను, రాష్ట్ర అభివృద్ధికి కీలక భూమికి పోషిస్తున్న ఫ్యాక్టరీని ప్రత్యేకించి విశాఖ అభివృద్ధి పథంలో నిలిపిన సంస్థను కేంద్ర బిజెపి సర్కార్ ప్రైవేటుకరిస్తే చూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 24 తేదీల్లో అన్ని రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో సామూహిక దీక్షల కొనసాగుతాయని, 25న జిల్లా కలెక్టరేట్ ఆఫీసులు ఎదుట పెద్ద ఎత్తున నిరసన ధర్నా నిర్వహిస్తామని, ఈ నిరసన ధర్నాకు కార్మికులు, ఇతర ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు, ఏఐటియుసి ఏరియా అధ్యక్ష, ఉపాధ్యక్షులు జివిల్ నరసింహ, నాగేష్ ఏఐటిసి నాయకులు తంబి రాము రవీంద్ర ఓబులేష్ భాష కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలు సాధిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాబోయే ఎన్నికల్లో 175కు 175స్థానాలు సాధిస్తాం అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రొద్దుటూరులో నియోజికవర్గ స్థాయి కన్వీనర్లు మరియు గృహసారధులు, వాలంటీర్లు, వైకాప కుటుంబ సభ్యులతో సభను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నా ఊపిరి ఉన్నంత వరకు ప్రొద్దుటూరులో తెలుగు దేశం పార్టీ జెండ ఎగురనివ్వను అన్నారు. 2024ఎన్నికలకు సమరశంఖం పూరిస్తున్నామని అన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలోని 82సచివాలయాలకు ముగ్గురు కన్వీనర్ల చొప్పున 246మందిని నియమించడం జరిగిందని అన్నారు. 50ఇళ్లకు ఒక వాలంటరీ చొప్పున 1800మందిని, 50ఇళ్లకు ఇద్దరు గృహ సారధుల చొప్పున 3600మందిని నియమించడం జరిగిందని పేర్కొన్నారు. 40మంది కౌన్సిలర్లు, 29మంది ఎంపీటీసీలు, ఇద్దరు జడ్పీటీసీలు, ఇద్దరు మండల అధ్యక్షులు, ఇద్దరు మండల ఉపాధ్యక్షులు, ఒక మున్సిపల్ చైర్మెన్, ఇద్దరు మున్సిపల్ వైస్‌చైర్మెన్లు, ముగ్గురు కోఆప్షన్ మెంబర్లు, 25మంది గ్రామ సర్పంచులు, ఇద్దరు మండల అధ్యక్షులతో శక్తివంతమైన, పటిష్ఠవంతమైన నాయకత్వంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య యుద్ధానికి ఉరకలేస్తుందని అన్నారు. ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా యొక్క అజెండా పేదవాడి ముఖంలో చిరునవ్వు నింపడమే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, ఆర్టీసీ చైర్మెన్ దుగ్గాయపల్లె మల్లికార్జున రెడ్డి, ప్రొద్దుటూరు ఎన్నికల పరిశీలకుడు పోలా శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జమ్మలమడుగు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు.ఆదివారం జమ్మలమడుగు మండల పరిధిలో ఎస్. ఉప్పాలపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎస్.ఉప్పలపాడు సచివాలయం పరిధిలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి రావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. అలాగే ఇంటిఇంటి కి తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు వెంటనే అధికారులు అమలు చేయాలని కోరారు. అర్హత ఉండి సంక్షేమ ఫలాలు పొందని వారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల పనితీరు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,సచివాలయ అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలం లోని సి బి ఐ టి ఇంజనీరింగ్ కళాశాల కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరీక్షల తీరును పరిశీలించారు.ప్రతీ అభ్యర్థిని అక్కడే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఫ్రిస్కింగ్ చేయడం, తదితర విధులను ఎస్పీ పర్యవేక్షించారు.అనంతరం మీడియా తో మాట్లాడుతూ జిల్లా లోని కడప, ప్రొద్దుటూరు లోని మొత్తం 71 కేంద్రాల్లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరి పరీక్షలు జరుగుతున్నాయని, పకడ్బంది భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఎగ్జామ్ సెంటర్ లో ఒక ఎస్.ఐ, 10 మంది సిబ్బంది తో పకడ్బందీ గా భద్రతా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా లోని కడప, ప్రొద్దుటూరులోని పరీక్ష కేంద్రాల్లో 800 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్.పి కె.కె.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ తెలిపారు.ప్రతి రెండు సెంటర్లకు సి.ఐ స్థాయిలో, ప్రతి నాలుగు సెంటర్లకు డి.ఎస్.పి స్థాయిలో ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేశామని ఎస్.పి తెలిపారు.అభ్యర్థులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు డిఎస్పి వంశీధర్ గౌడ్, రూరల్ సీఐ నరేందర్ రెడ్డి,ఎస్సై కుళాయప్ప పోలీసులు పాల్గొన్నారు.

రేషన్ వినియోగదారులకు తీపి కబురు

విశాలాంధ్ర-పులివెందుల: రేషన్ వినియోగదారులకు తీపి కబురు అందింది. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల నుంచి రేషన్ వినియోగదారులకు రెండు కిలోల గోధుమ పిండి పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాలశాఖ అధికారులు వెల్లడించారు. వచ్చే నెల నుంచి బియ్యంతో పాటు కిలో రూ.16లు చొప్పున మొత్తం రెండుకిలోల గోధుమ పిండిని అందజేస్తారన్నారు. ఆ మేరకు గోధుమ పిండి గోదాములకు కూడా చేరిందని తెలిపారు. అయితే చిరుధాన్యాలు జొన్నలు, రాగులు, సజ్జలు మాత్రం పంపిణీ గురించి ప్రభుత్వ నుంచి ఇంకా ఆదేశాలు రాలేదని వారు స్పష్టంచేశారు. గోధుమలు పంపిణీ చేస్తే ఊరట కలుగుతుందని రేషన్ వినియోగదారులు ఈ సందర్బంగా వెల్లడించారు.

డ్రైనేజీ పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న మురుగు కాలువ పనులకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కొత్తపు వాసుదేవరెడ్డి, వైసీపీమండల ఇన్‌చార్జి మూలె సురేంద్రారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి, సున్నపురాళ్లపల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షులు రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డితో పాటు సిరిగిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, కెవి సుబ్బారెడ్డి, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, దాసరి నారాయణరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ పెట్రోల్ డీజిల్ బంక్ ప్రారంభం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు బస్టాండ్లలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామి రెడ్డి,మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ ఏ.మల్లిఖార్జున రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో మొత్తం 4 ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రయాణీకులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఎంప్లాయిస్ కార్మికులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలో జిల్లా స్థాయిలో బధిర మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, ఆటలు పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధరణి కుమారి, రాష్ట్ర స్థాయి బధిర మహిళ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలముల నుండి బధిర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి మహిళా ఉమెన్ ప్రెసిడెంట్ ధరణికుమారి మాట్లాడుతూ మహిళలలో ఉత్సాహం నింపేందుకు ఈ పోటీలు నిర్వహించారు. బధిర మహిళలు ఎందులోనూ తీసిపోరని వీరు కూడా అందరితో సమానంగా అన్ని ఆటల కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎఫ్‌డీడబ్ల్యు మహిళా రాష్ట్ర స్థాయి ప్రెసిడెంట్ ధరణికుమారి, జె.లక్ష్మీ కిషోర్ కడప ప్రెసిడెంట్, శ్రీవాణి వైస్ ప్రెసిడెంట్, శ్రీవిద్య, కె సుధారాణి హైదరాబాద్ భోజనం స్పాన్సర్ చేయడం జరిగింది. అన్ని జిల్లాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ముగ్గుల పోటీలో, ఆటల పోటీలో పాల్గొని గెలుపొందినవారికి బహుమతులు ప్రదానం చేశారు.

ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ తగదు

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేయు ప్రస్తుత తరుణంలో కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని అఖిల భారత తపాలా సంఘం గ్రూప్ సి, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం నాడు కడప యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ భవన్లో గ్రూప్ సి, పోస్ట్మాన్ మరియు జిడిఎస్ తరగతుల ద్వైవార్షిక సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ రంగాలను ప్రైవేటీ కరించడానికి మానుకొని అభివృద్ధివైపు దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులుగా డివిజనల్ సెక్రటరీగా డివి సుబ్బారెడ్డి, సలాం, బషీర్లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిడిఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శులు లక్ష్మి రెడ్డి, బాల ఓబయ్య, ప్రభాకర్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, ఐసియు జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కామనూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రూట డైరీ ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) డైరీని ఉప ముఖ్యమంత్రి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా, రూట డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్ సాహెబ్, రూట వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ బాషా మాట్లాడుతూ రూట సంఘం గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రంలో ఉర్దూ మీడియం విద్యా సంస్థల పరిరక్షణకు, అభివృద్ధికి కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలల నుండి ఉర్దూ విశ్వవిద్యాలయాల వరకు ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ విద్యా సంస్థల మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర నాయకులు డాక్టర్ వసిఉల్లా సాహెబ్, సత్తార్ ఫైజి, సయ్యద్ సీరాజుద్దీన్, ముహమ్మద్ అయ్యుబ్, అఫ్జల్ బాషా, ఫకృద్దీన్, జిల్లా అధ్యక్షులు ముహమ్మద్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలి



విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రమాదంలో శాశ్వత వైకల్యం పొందిన కల్లుగీత కార్మికులకు వైఎస్ఆర్ గీత కార్మిక భరోసా పథకం క్రింద 10 లక్షల పరిహారం చెల్లించుతామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని, ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తి దారుల సమాఖ్య కడప జిల్లా సహాయ కార్యదర్శులు వడ్ల భాగ్యలక్ష్మి, గంజికుంట నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు పులి కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం కడప నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలో కల్లుగీత కార్మికుల కుటుంబాలను ప్రోత్సహించడానికి నిర్దిష్టమైన విధానాలను ప్రభుత్వం చేపట్టక పోవడం వృత్తి అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. మద్య నియంత్రణలో విఫలమైన ఈ ప్రభుత్వం కనీసం కల్లుగీత వృత్తిని ప్రోత్సహించి ఆ కుటుంబాల వలసలను, ఆత్మహత్యలను నివారించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భద్రయ్య, చైతన్యలు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం అధ్యక్షుడిగా సంటెన్న

విశాలాంధ్ర-వేంపల్లె: వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా సంటెన్నను ఎన్నుకున్నా రు. వేంపల్లిలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం వడ్డెర సంఘం కార్యవర్గ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా మల్లె సంటేన్నను ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా మల్లె గంగరాజు, బత్తల ఆదినారాయణను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వల్లెపు రాజు, వల్లపు రమణ (వైట్) రాచవీటి తేజ, బత్తల గంగాధర, బత్తల మోహన్, ప్రధాన కార్యదర్శి గోగుల ఎర్ర కొండయ్య, కార్యదర్శిగా దేరంగుల శీను, (డీలర్), గౌరవ సలహాదారులుగా వల్లెపు సుబ్బయ్య, ఇరగదేండ్ల బాలరాజు, కొమ్మెర మునిరాజు, సంయుక్త కార్యదర్శిగా వల్లపు రత్తయ్య అలాగే వడ్డెర సంఘం యూత్ అధ్యక్షులుగా గోగుల మారుతి కుమార్ ఉపాధ్యక్షులుగా శివ,గంగయ్య, లోకేష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా బత్తల వెంకటసుబ్బయ్య కార్యదర్శులుగా వల్లపు రామాంజి, దేరంగుల సుబ్బరాయుడు, గోగుల హరీష్, గోగుల రామచంద్ర కార్యనిర్వాహణ సభ్యులుగా వినయ్ కుమార్,లోకేష్ కుమార్,బత్తల రవికుమార్ లను ఒడియ రాజ సంగీయులు ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన సంటేన్న మాట్లాడుతూ నాకు అధ్యక్షునిగా నియమించడానికి కృషిచేసిన వడ్డెర సంఘీయులకు ఎవరికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే శాయిశక్తులా వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

ఏకాగ్రత ఎంతో అవసరం: ఎమ్‌విఐ

విశాలాంధ్ర-పులివెందుల: డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తికి ఏకాగ్రత ఎంతో అవసరమని మోటారు వాహనాల తనిఖీ అధికారి వెంకటప్రసాద్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆదివారం ఆయన పలు ప్రాంతాలల్లో వివిధ రకాల ప్రాయోజిత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్‌లో ఏ మాత్రం ఏమరుపాటు మరచినా ప్రమాదాలు దారితీస్తాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఏటా జాతీయ భద్రతా వారోత్సవాలు ఏర్పాటు చేస్తోందన్నారు., సెల్‌ఫోన్లో మాట్లాడుతూ అలాగే మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అధిక లోడు ఇవన్నీ చట్టరీత్యా నేరమన్నారు. ఎక్కడా పార్కింగ్ చేయాలి, ముందున్న వాహనాన్ని క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ఆయన క్షుణ్ణంగా విశదీకరించారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించాల్సిందిగా ఆయన కోరారు.

ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని స్వరాజ్యనగర్‌లో 12వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వరాజ్యనగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అమ్మా బాగున్నావా.. అన్నా బాగున్నావా..అంటూ ప్రజలందరిని ప్రవీన్‌కమార్ రెడ్డి ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు, విధ్యార్థులు ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు శ్రీనాథ్, రజక సంఘం వెంకటరమణ, శంకర్‌రెడ్డి, శివారెడ్డి, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, 8వవార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, ప్రొద్దుటూరు వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్టబాల చరణ్‌కుమార్, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 1982 - 83 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం చలమారెడ్డి పల్లిలోని ఎమ్మెస్సార్ హిల్ వ్యాలీ లో 40 సంవత్సరాల అనంతరం మిత్రులంతా ఒక చోట చేరి గురువులను సత్కరించుకొని తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 60 మంది విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు మొత్తం 200మంది ఈ వేడుకలలో పాల్గొన్నారు. గురువులైన ఎల్లారెడ్డి, వర దారెడ్డి, సుబ్బయ్య సార్లను సన్మానించారు. గురువులను దుశ్శాలువతో సత్కరించి, పూలదండలు వేసి నమస్కరించి, గురువులకు కొత్త బట్టలు పెట్టారు. 40 సంవత్సరాల నాటి తమ చిన్ననాటి చిలిపి చేష్టలను అందరూ ఒక్కసారి గుర్తు చేసుకున్నారు. 40 సంవత్సరాల క్రితం తిన్న తినుబండారాలను, ఆడిన ఆట వస్తువులను వస్తు ప్రదర్శనగా ఉంచారు. మళ్లీ 2028వ సంవత్సరం జనవరి 23వ తేదీన తిరిగి కలుద్దామని భాస చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నీలి శ్రీనివాసరావు, సత్యనారాయణ, నిత్య, రమణ, ఇస్మాయిల్, బాబు, వాసు, గణేష్, రెడ్డి భాస్కర్, శివశంకర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, భాస్కర్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి, శివాజీ, రాధా, కరుణ, ఖాదరయ్య, రవిశంకర్, బాలాజీ, రషీద్, కృష్ణారెడ్డి, డాక్టర్ మల్లికార్జున, సాయి ప్రసాద్, భాస్కర్, బాల మురళికృష్ణ, చంద్రశేఖర్, రాజా, పుష్పరాజ్ పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ అధ్యక్ష కార్యదర్శులుగా బందెల ఓబయ్య, కానగల మునయ్య ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లా జనరల్ బాడీ సమావేశంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కరవదిసుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం కడప జిల్లా సమితి నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యల పైన ఈ నూతన కమిటీ పనిచేయాలని కోరారు. 26 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులు 11 మంది ఆఫీస్ బేరర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బందెల ఓబయ్య. కానగల మునెయ్య.. మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఎన్నిక చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని మండలాల్లో దళిత హక్కుల పోరాట సమితి కమిటీలు ఏర్పాటు చేసి స్మశాన వాటిక రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను దళిత కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద వెంటనే నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పోరాటం సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకట రమణ, మురళి, ప్రసాద్ బాబు, పెంచలయ్య, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

అంబవరంలో ఇదేం కర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - వల్లూరు : రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. టిడిపి పార్టీ పిలుపు మేరకు వల్లూరు మండలంలోని అంబవరం గ్రామంలో నియోజకవర్గ పుత్తా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు ప్రజలతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కడ లేని విధంగా పెరిగాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి రాఘవరెడ్డి, ఎల్ఎస్ఆర్ శివారెడ్డి, తిమ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమణ, సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంగిరెడ్డి,మోహన్ రెడ్డి తిమ్మారెడ్డి, పుల్లారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని దుకాణాలపై చర్యలు

- ఫిబ్రవరి చివరి నాటికి రెన్యువల్ తప్పనిసరి

:ఇన్‌ఛార్జి కమీషన్ గంగిరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని వ్యాపారులు తమ దుకాణాలకు సంబందించిన లైసెన్స్‌లను తప్పనిసరిగా కలిగి ఉండాలి, అనుమతులు లేకుండా ఎవరైనా వ్యాపారాలు నిర్వహిస్తే అలాంటి దుకాణాలను సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని మున్సిపల్ ఇన్‌చార్జి కమీషనర్ గంగిరెడ్డి తెలిపారు. మార్చి మొదటివారం నుండి క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభమవుతుందని, గుర్తించిన దుకాణాలకు రూ.5వేల నుండి రూ.10వేల వరకు అపరాధరుసుం విధించడంతో పాటు అట్టి దుకాణాలను సీజ్ చేయడం జరుగు తుందన్నారు. కాగా ప్రస్తుతం లైసెన్స్‌లు పొంది కొనసాగుతున్న దుకాణాలకు సంబందించిన అనుమతులను ఫిబ్రవరి చివరి నాటికి పునరుద్దరించుకోవాల్సి ఉందని ఆయన గుర్తుచేశారు. ప్రతి వ్యాపారి సకాలంలో తమ లైసెన్స్‌లను రెన్యువల్ చేసుకోవాలని లేనిపక్షంలో 25 నుండి 50శాతం మేర అపరాధ రుసుం చెల్లించి తమ లైసెన్స్‌లను పునరుద్దరించుకోవాల్సి ఉంటుందని ఆయన వివరించారు. వ్యాపారులు పట్టణాభివృద్దిని దృష్టిలో ఉంచుకొని పురపాలిక యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని శిల్పారామంలో వారంతపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరిపాలనాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. వ్యాపార వేత్త ప్రసాద్ కోలా సౌజన్యంతో యువ రాజ డ్యాన్సింగ్ స్కూలు టి. యువకిషోర్, డ్యాన్స్ మాస్టర్ శిష్య బృందం ఆధ్వర్యంలో జానపదం వెస్టన్ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా శివ శివ శంకర హర హర శంకర జయ జయ శంకర దిగిరారా, కొండా కోనల్ల నడుమా పల్లెలు, చిన్నదానా చిన్నదానా నడుము సన్నని దానా, గాజుల తెప్పి మామయ్య గాజులు, మీ ప్రేమ కోరే చిన్నారులం మీ ఒడిని ఆడే చందమామలం, కొట్టర జే జే మా గాలోడు వచ్చాడు, నువ్ అమ్మీ అమ్మీ అంటాంటే అలీ అనయిపోయినట్టుందిరా సామీ నా సామీ, రాములో రాముల నన్ను ఆగం చేసింది రో తదితర పాటల కు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నా యి. ఆదివారం కావడంతో శిల్పారామం సందర్శకులతో కిక్కిరిసింది.

24న రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట దీక్ష: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటు పరం చేయొద్దంటే సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పెన్నానగర్‌లోని ఏఐటీయూసీ కార్యాల యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఇక్కడ నుంచి తరలించాలని ఆనాటి ప్రభుత్వం చూస్తే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ వీరోచితంగా పోరాడి 32మంది ఆశువులు బారారన్నారు. త్యాగాలతో నిలుపుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వేల కోట్లు లాభాలు అర్జించి పెట్టిందన్నారు. నేందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదానికి ప్రైవేటుపరం చేయను కుట్రలు పన్నుతుంటే అందుకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎంపీలతో పార్లమెంట్‌లో మద్దతు ఇస్తూ రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమ ప్రైవేటుపరం చేయడానికి కుట్రలో భాగస్వామ్యం అవుతున్నారని ఈ చర్యలను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడు కొనుటకు ఏఐటీయూసీ జనవరి 23, 23తేదీలలో రెవెన్యూ డివిజన్ కార్యాలయాల ఎదుట దీక్షలు నిర్వహించి 30వ తేదిన ఛలో విశాఖ నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగ, కార్మికుల్ని, సంస్థను కాపాడుకోవాలని ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపుకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇచ్చి ప్రత్యక్ష ఆందోళన నిర్వహిస్తున్నదన్నారు. కనుక రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని వర్గాల వారు విరివిగా ఆందోళనల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నాయకులు హరి, రూబెన్, శ్రీనివాసుల రెడ్డి, చంద్రరెడ్డి, శారదమ్మ, రమీజ, రజనీలు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు గిట్టుబాటు ధరపై చర్చిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలం లోని గ్రామాలలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యాక్రమంలో చౌదరవారిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న జి.నర్సింగాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెవుల వెంకటమ్మ భర్త వెంకటేశ్వర్లు మిర్చి రైతు ఎకరాకు రూ.75వేలు ఖర్చు పెడుతూ, ఇంటికి వచ్చాక రూ.1లక్ష 50వేలు ఖర్చు అవుతుందని గిట్టుబాటు ధర రైతులకు లైకపోవ దంతో ఒక క్వింటాల్ల మిర్చి రూ.2వేలు నుండి రూ.25వేలు అమ్మకాలు జరుగుతున్నాయని, రైతులకు గిట్టుబాటు లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే ఈ విశయంపై చర్చిస్తామని రైతులకు కావాల్సిన గిట్టుబాటు కల్పించే విధంగా చర్చిస్తామని అన్నారు. నియోజికవర్గంలో ఉన్న రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, మండల అధ్యక్షులు వీర నారాయణరెడ్డి, సర్పంచ్ పెద్దిరెడ్డి చిన్న ఓబుల్‌రెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, మండల వైఎస్ఆర్ నాయకులు బైరెడ్డి రమణారెడ్డి, దుగ్గిరెడ్డి, పాలరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

పైరు కళకళ - దిగుబడి వెలవెల

నిరాశపరచిన ధనియాలు, శనగ పంటలు

విశాలాంధ్ర-పులివెందుల: పైరు కళకళలాడుతున్నా దిగుబడి మాత్రం వెలవెలబోతోంది. ప్రకృతి వైపరీత్యాలు వెంటాడటంతో ఈ దఫా ధనియాలు, శనగ పంటలు రైతులను నిరాశపరచాయి. అదును పదును కలిసి రావడంతో రబీ దిశగా ధనియాలు, పప్పుశనగ సాగు చేశారు. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్న చందంగా పై రెండు పంటలు తయారయ్యాయి. చీడలు, తెగుళ్లు లేకపోయినా అధిక వర్షాలు మాత్రం సాగు రైతులను దెబ్బతీశాయి. అనుకోకుండా వచ్చిన వర్షాలు శనగ, ధనియా రైతులను ఆశనిపాతంలా చేశారు. పకృతి వైపరీత్యాలు కన్నెర్ర చేయడంతో శనగ, ధనియాల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఏడాది రబీ దిశగా పప్పుశనగ, ధనియాల పంటలు వేశారు. అదును పదును కలిసి రావడంతో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. వేరుశనగ తరహాలో శనగ పంట వేశారు. అటు శనగ ఇటు ధనియాలు రెండు పంటలు పూత దశకు చేరేసరికి రెండు దఫాలుగా చినుకులు రాలాయి. దీంతో పూత రాలిపోవడంతో క్రమేనా దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. దీంతో రబీ సీజన్ లో గట్టెక్కు దామన్న అన్నదాతల ఆశలు అడియాశలయ్యాయి. ఇక పప్పు శనగ సాగు విషయానికి వస్తే ఒక తడి నీరు అందిస్తే చాలు దిగుబడి సులువుగా ఇల్లు చేరుతుందని రైతులు చెబుతున్నారు.. ఎకరాకు రూ.12వేల నుంచి రూ.15వేల దాకా ఖర్చు చేసినట్లు రైతులు వెల్లడించారు. బాగా కాపు వస్తే ఎకరాకు పది నుంచి 12 క్వింటాళ్ల శనగలు తయారవుతాయని వారు తెలిపారు. అయితే పూత దశలో చినుకులు రావడం పట్ల దిగుబడి కూడా తగ్గిపోతుందని ఎకరాకు 4 లేదా ఆరు క్వింటాల శనగలు తయారవుతాయని వారు తెలిపారు. ప్రస్తుతం ధర కూడా క్వింటా రూ.4500లు ఉన్నట్లు వారు వెల్లడించారు. ఇక ధనియాల సాగు విషయానికి వస్తే ఎకరాకు రూ.13 నుంచి 15 వేల దాకా ఖర్చు వస్తుందని రైతులు తెలిపారు ఇవి కూడా పకృతి అనుకూలిస్తే ఎకరాకు 10 బస్తాల (ఒక్కో బస్తా 40కిలోలు)ధనియాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ పంట కూడా పూత దశలో చినుకులు రావడం పట్ల దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉందని వారు తెలిపారు. మొత్తం మీద రబీ సీజన్ లో సాగుచేసిన ధనియాలు శనగ పంటలకు ప్రకృతి వైపరీత్యాలు దెబ్బతీశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు ప్రత్యామ్నాయ వసతులు కల్పించాలని సాగు రైతులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



పకడ్బందీగా కానిస్టేబుల్ పరీక్షలు

– పరీక్షా కేంద్రాలలో పటిష్ట నిఘా ఏర్పాటు: ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట నిగా, బందోబస్తు ఏర్పాటు చేసి సజావుగా పరీక్షలు నిర్వహణ కొనసాగించారు. అయా పరీక్షా కేంద్రాలను అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద సౌకర్యాలను,పరీక్షా నిర్వహణ పక్రియను అయన పరిశీలించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల హాల్ టికెట్లను స్వయంగా తనికీ చేశారు.ఎస్పీ ముందస్తు సూచనల ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద ప్రతీ అభ్యర్థిని అక్కడే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఫ్రిస్కింగ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో సిబ్బంది పనితీరు పట్ల అయన సమగ్రంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని మదనపల్లి, రాజంపేట ప్రాంతాల్లోని 30 పరీక్షా కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షల ప్రక్రియను నిర్వహించడం జరిగిందని తెలిపారు. సిబ్బంది సహకారంతో పరీక్షల నిర్వహణ సజావుగా జరిగిందని తెలిపారు. ముందస్తు ప్రణాళికాబద్ధంగా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించడంతో పాటు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షల నిర్వహణ నిర్వహించడం జరిగిందన్నారు. కాపీయింగ్ తదితర అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిగేలా పక్కాగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి రెండు సెంటర్లకు సి.ఐ స్థాయిలో, ప్రతి నాలుగు సెంటర్లకు డి.ఎస్.పి స్థాయిలో ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేశామని ఎస్పి తెలియజేశారు

వారంలోగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలి

– స్టేజ్ అప్డేషన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టండి- ప్రతి శనివారం జగనన్న కాలనీ విజిట్ చేస్తా

: ద్విచక్ర వాహనంలో కలెక్టర్ గిరీష పీఎస్ పర్యటన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నారాయణరెడ్డి పల్లి జగనన్న కాలనీ లేఔట్ లో వచ్చే వారంలోగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలని అధికారులను జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్ ఆదేశించారు.ఆదివారం రాయచోటి అర్బన్ పరిధిలోని నారాయణ రెడ్డి పల్లి జగనన్న కాలనీ లేఅవుట్ లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ స్వయంగా ద్విచక్ర వాహనంపై వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ లేఔట్ లో నిల్వ ఉంచిన సిమెంట్ గోదాం, ఇతర సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఎన్ని బస్తాల సిమెంట్ నిల్వ ఉంది, ఇంకా ఎంత సిమెంట్ ఇండెంట్ పెట్టారు వంటి వివరాలను కలెక్టర్ హౌసింగ్ పిడిని అడిగి తెలుసుకున్నారు. నారాయణరెడ్డి పల్లి జగనన్న కాలనీ లేఔట్ లో 6420 ఇళ్ల నిర్మాణంలో బిబిఎల్ దశలో 1864 ఇళ్లు, బిఎల్ 3175, ఆర్ ఎల్ 260, ఆర్ సి 473, ఇంకా మిగిలిన దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇళ్ల నిర్మాణాలకు కావలసిన ఇసుక వస్తుందా లేదా అడిగి తెలుసుకున్నారు. బిల్లుల మంజూరు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఇంజనీర్ అసిస్టెంట్లను కలెక్టర్ హెచ్చరించారు. ఆర్ఎల్ స్టేజిలో ఉన్న ఇండ్లన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫైనల్ స్టేజ్ లో ఉన్న ఇల్లు 150 ఉన్నాయని, వాటి పూర్తి కోసం మెప్మా అధికారులు లబ్ధిదారులకు రుణము ఇప్పించాలన్నారు. ప్రతి శనివారం లేవుట్ విజిట్ చేస్తానని, పురోగతి కనిపించకపోతే మాత్రం వేటు తప్పదని ఇంజనీర్ అసిస్టెంట్లను కలెక్టర్ హెచ్చరించారు. అందులో భాగంగా కలెక్టర్ ద్విచక్ర వాహనంలో ఇళ్ల నిర్మాణాలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారి వెంట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, హౌసింగ్ పిడి శివయ్య, ఇతర శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర -మదనపల్లి: గుర్రంకొండ మండలం, చెర్లోపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ రెడ్డమ్మ దేవత దేవస్థాన ఆలయపునర్నిర్మాణమునకు తిరుపతి వాస్త వ్యులు రెడ్డెప్ప రెడ్డి (డివిజనల్ ఇంజ నీరు పుత్తూరు) రూ.50116/లు .విరాళంగా చెక్కు రూపంలో ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి కి అందిం చారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం దాతలచే అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేయించి, అమ్మవారి శేష వస్త్రమును ఇచ్చి అర్చకులు ఆశీర్వాదము అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆలయ చైర్మన్ శ్రీనరసింహారెడ్డి గారు ఈవో మంజుల ధన్యవాదాలు తెలియజేశారు.

యువ గళం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-కలికిరి: తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువ గళం పాద యాత్ర ను జయప్రదం చేయాలని టిడిపి నాయకులు ధరణి హొటల్ వద్ద యువ గళం పోస్టర్ను ఆవిష్కరించారు. పలువురు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ప్రారంభమయ్యే నారా లోకేష్ బాబు యువ గళం పాదయాత్రను ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆపేది లేదని జయప్రదం చేస్తామని యువత గళం యువత ఐక్యంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్రెడ్డి, సహదేవ రెడ్డి, సత్యారెడ్డి, ఎర్రం రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి హనీఫ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగస్తీశ్వర్, మండల ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాస్ వర్మ, అఫ్రోజ్ భాష, జనార్ధన్ గౌడ్ మరియు యువ కార్యకర్తలు జావీద్, జాకీర్, సుభహాన్, మహ్మద్, యస్ ఎమ్ బి మహబూబ్ బాషా ముబారెక్ తదితరులు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సప్పలమ్మ తల్లికి బోనాలు

విశాలాంధ్ర-చిన్నమండెం: మండలంలోని మల్లూరు గ్రామం కొత్తపేట గ్రామంలో వెలిసియున్న శ్రీ సప్పలమ్మ తల్లికి గ్రామస్తులు ఆదివారం బోనాలు సమర్పించారు. ప్రతి ఏడాది అమ్మవారికి బోనాలు సమర్పించే క్రమంలో ఈ ఏడాది అమ్మవారికి గ్రామస్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకరణలు గావించి పలు అభిషేక పూజలను చేశారు. అనంతరం ఊరేగింపుగా వచ్చి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ప్రాణ త్యాగాలు చేసైనా విశాఖ ఉక్కు కాపాడుకుంటాం : ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కార్మికులు ప్రాణ త్యాగాలు చేసైనా విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుంటామని ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి పేర్కొన్నారు. రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆదివారం ఏపిఎండిసి ప్రాంగణంలో మురళి ఆధ్వర్యంలో గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ తెలుగు ప్రజల భావోద్వేగాలతో, బలిదానాలతో నిర్మితమైన విశాఖ ఉక్కు ప్రభుత్వ ఆధీనంలోనే నడవడానికి ఉద్యమాలను ఉధృతం చేసి సాధించుకుంటామన్నారు. 23, 24, 25 తారీకులలో రాజంపేట రెవెన్యూ డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు వద్ద జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 27 జనవరి 2023 న శుక్రవారం రోజున విశాఖలో లక్షమంది కార్మికులతో కార్మిక మహాగర్జన నిర్వహిస్తున్నామన్నారు. అక్రమ కేసులకు వెనుకాడమన్నారు. కార్మిక సంఘం నాయకులు దినేష్, లక్ష్మీనారాయణ, నాగార్జున, కృష్ణ చైతన్య, మణి కంఠ, వాసు, సలీం, కాంతారావు, చంగల్ రాయుడు, గోవర్ధన్ రెడ్డి, రాజారెడ్డి, హరిబాబు, సురేష్ బాబు, త్రివేణి మైనింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు కలిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొని గోడ ప్రతులను విడుదల చేసి నిరసన తెలిపారు.

ఎంపీ, ఎమ్మెల్యేలు నమ్మక ద్రోహులు: జనసేన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ముగ్గురు నమ్మకద్రోహులని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర విమర్శించారు. ఆదివారం జనసేనపార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ కాలము నుండి ఎంతో ప్రాశస్త్యం కలిగి అన్ని వసతులు ఉన్న కూత వేటు దూరంలో అన్నమయ్య స్వస్థలం ఉన్న రాజంపేట ను కాదని రాయచోటిని జిల్లా హెడ్ క్వార్టర్ చేయడం ఎంపీ మిధున్ రెడ్డి ఏకపక్ష నిర్ణయం మరియు రాజంపేట, రైల్వేకోడూరు ఎమ్మెల్యేలు స్థానిక ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కొక్క ప్రభుత్వ కార్యాలయం తరలి వెళ్తుంటే రాజకీయ స్వార్థం కోసం చోద్యం చూస్తున్న ఎంపీ ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రాయచోటి ప్రజలకు మేము వ్యతిరేకులం కాదన్నారు. మౌలిక వసతులు లేని రాయచోటిని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సాధిస్తే కోడూరు, రాజంపేట ఎమ్మెల్యేలు ఇద్దరు ఏమి సాధించారని ప్రశ్నించారు. ఇద్దరు ఎమ్మెల్యేలు చేతగాని వాళ్ళలా చరిత్రలో నిలిచిపోయారన్నారు. మీరు ఇప్పటికైనా మేల్కొని రాజంపేట హెడ్ క్వార్టర్ గా జిల్లా ప్రకటించాలని లేదంటే రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరు ను తిరుపతి జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. త్వరలో అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణ పై ప్రణాళికను ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు కారుమంచి సంయుక్త, పగడాల వెంకటేష్, వరికూటి నాగరాజు, అంకిశెట్టి మణి, దాసరి వీరేంద్ర, మల్లెల శివ తదితరులు పాల్గొన్నారు.

చోదకులు జాగ్రత్తలు పాటించాలి: సీఐ మోహన్ రెడ్డి.

విశాలాంధ్ర-:పీలేరు: చోదకులు వాహనాలు నడపడంలో జాగ్రత్తలు పాటించాలని పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు తెలిపారు. 34వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగాపీలేరు పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో ఆటో, కారు,జీపు, బస్సు లారీ చోదకులతో వారు సమావేశం అయ్యారు.అనంతరం రహదారి భద్రతపై చోదకులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడరాదని,వాహనాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉంచుకొని విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మీ కుటుంబం అంత మీ మీద ఆధార పడి ఉంటుందని తగు జాగ్రత్తలు పాటించి వాహనాలు నడపాలని అన్నారు.ఉమ్మడి చిత్తూరుజిల్లా లో పన్నెండు వందల ప్రమాధాలు జరిగాయని ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై ఐ హెమ సుందర్, హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, ఆదినారాయణ, కానిస్టేబుల్ ఆనంద, ధనుంజయ,శివ,ఆటో యూనియన్ లీడర్ బోదేష,చోదకులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటికరణను వ్యతిరేకిద్దాం :సిపిఐ

విశాలాంధ్ర-గాలివీడు: విశాఖ ఉక్కు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని సిపిఐ రాయాచోటి నియోజకవర్గం సహాయ కార్యదర్శి జక్కుల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1964లో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించి, దాదాపు 32 మంది ప్రాణాలర్పించి విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించుకున్నారన్నారు.అలాంటిది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను చౌకబారుగా కట్టబెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 25 న అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసనసభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు భాస్కర్,కృష్ణమూర్తి,దీపక్,మనోహర్, రెడ్డప్ప,ఏఐటియుసి నాయకురాలు కృష్ణవేణి, శశికళ,బీబీజాన్,తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత ధరలకే మద్యం అమ్మాలి

విశాలాంధ్ర-పీలేరు: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది నిర్ణీత ధరలకే మద్యం అమ్మకాలు జరపాలని లేకుంటే కేసులు బనాయిస్తా మని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్ పెక్టర్ గుంటూరు. రామకృష్ణ శాస్త్రి హెచ్చరించారు. చిత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్ మరియు డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు ఆయన పీలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చిన్నగొట్టిగల్లు మండలంలో గల వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే మద్యం మరియు బీరు సీసాలను మద్యం ప్రియులకు విక్రయించాలన్నారు. సిబ్బంది అవకతవకలకు పాల్పడితే వారి భవిష్యత్తు అంధకారమేనని, పొరపాట్లకు తావివ్వకుండా డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్లు లోకనాథం, కవిత మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

నిరసన దీక్షలను జయప్రదం చేయండి : ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విశాఖ ఉక్కు పరిరక్షణపై ఈనెల 23, 24, 25 తేదీలలో రాజంపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎం గంగాధర్ పిలుపునిచ్చారు. ఆదివారం తమ కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేల మంది రైతుల త్యాగాలతో, 67 మంది శాసనసభ్యులు, ఏడు మంది పార్లమెంట్ సభ్యులు రాజీనామాలతో ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సాధించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా నిర్విఘ్నంగా కొనసాగుతుం దన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడం దారుణమని ఆగ్రహ వ్యక్తం చేశారు.ప్రైవేటీకరణను ఉపసంహరించే వరకు వివిధ పద్ధతులలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేసి విశాఖ ఉక్కు సాధించుకుంటామన్నారు.

నారా లోకేష్ యువగళంతో టిడిపి ప్రభంజనం ఖాయం

విశాలాంధ్ర - రామసముద్రం : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ ఈనెల 27వ తేదీన చిత్తూరు జిల్లా, కుప్పం నుండి యువ గళం పేరిట చేపట్టనున్న పాదయాత్రతో రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం ఖాయమని మదనపల్లె నియోజకవర్గం టిడిపి నాయకులు శ్రీరామినేని జయరామ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం కుప్పం టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాద యాత్ర యువగళం పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి జయరామ నాయుడు హాజరై మదనపల్లి నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర గురించి నాయకులతో చర్చించారు.ఈ సందర్భంగా జయరామ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 400 రోజులపాటు 4000 కిలోమీటర్లు ఈ పాదయాత్ర సాగనున్నదన్నారు.ప్రజల సమస్యలను నారా లోకేష్ నేరుగా ఈ పాదయాత్ర ద్వారా తెలుసుకుంటారన్నారు.యువగళం పాదయాత్ర కోసం రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు.టిడిపి నాయకులు,కార్యకర్తలు ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అపరిష్కృత సమస్యను పరిష్కరించిన సర్పంచ్



విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని పద్మావతి నగర్ లో ఓ ఇంటికి ఆనుకొనే విద్యుత్ స్తంభం ఉంది. గత 15 సంవత్సరాలుగా విద్యుత్ స్తంభం తొలగించమని ఆ వీధివాసులు ఆ ఇంటి యజమానులు విద్యుత్ అధికారులకు తెలిపిన ఫలితంమాత్రం శూన్యం. ఒకొక్కసారి విద్యుత్ సరఫరా ఎక్కువ అవ్వడంతో ఇంటిలో ఉండే వారికి మరియు చుట్టుపక్కల వారికి కూడా విద్యుత్ షాక్ కు గురవుతున్నారు. అలాగే వర్షాకాలం లో వారి పరిస్థితి వర్ణనా తీర్థంగా మారింది. దీంతో పద్మావతి నగర్ వాసులు విద్యుత్ స్తంభం ఆనుకొని ఉన్న ఇంటి యజమానులు పీలేరు సర్పంచ్ హబీబ్ భాషను ఆశ్రయించడం జరిగింది. దీంతో ఆయన విద్యుత్ అధికారులతో సంప్రదించి ఆదివారము రోజు కూడా పద్మావతి నగర్ ను విద్యుత్ అధికారులు ఏ ఈ తో కలిసి అక్కడ పరిశీలించి విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. దీంతో పీలేరు సర్పంచ్ హబీబ్ భాషకు పద్మావతి నగర్ వాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏ పురుషోత్తం, ఈఓ ప్రసాదరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రవి కుమార్,వార్డుమెంబర్లు ఖాదర్ ఏ సచిన్,అభిద్, విక్టర్ వెంకట రమణారెడ్డి,వైసీపీ నాయకులుశ్రీరామ్ సుధాకర్, మురళి, సుధాకర్ రెడ్డి, రియాజ్, మునీర్,కాలనీ చిన్నా,అల్లాబక్షు పాల్గొన్నారు.

గంగమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన సీఐ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి నెల 22, 23 తేదీలలో జరగబోవు గంగమ్మ జాతర ఏర్పాట్లు ఆదివారం సిఐ వరప్రసాద్, ఎస్ఐ వినోద్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడాది పాటు చెల్లు వంశీయుల నుంచి ఆదిమూలం వంశీయులకు పూజారి అర్చన విధానాన్ని ఆదిమూలం వంశీయులకు అప్పగించారు. సందర్భంగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీఐ తెలిపారు. అలాగే జాతర ప్రాంగణం శుభ్రం చేయించి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరలో వాహనాలు పార్కింగ్ విద్యుత్తు సౌకర్యం మంచినీటి సౌకర్యం చలవ పందిళ్లు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆలయ సిబ్బంది అంచనాలు వేస్తున్నారు. ఏది ఏమైనా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఈవో రవీంద్ర రాజు, గంగమ్మ ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డి తెలిపారు.

ప్రభుత్వం గృహానికి రూ.5 లక్షలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర- చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం తిమ్మాయపాలెం పంచాయతీ తిమ్మాయపాలెం ఎస్టి కాలనీ మరియు మైలపల్లి పంచాయతీ రాజిరెడ్డి కాలనీలో జగనన్న ఇండ్లను పరిశీలిం చారు.ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కేశం ప్రసాద్, సిపిఐ చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క గృహానికి రూ.5 లక్షలు ఇవ్వాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు జరిగే సీపీఐ పోరు బాటలో భాగంగా ఆదివారం జగనన్న లబ్దిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదవారికి గృహాలు నిర్మిస్తామని చెప్పి తర్వాత మాట మార్చి నిర్మించుకోవాలని చెప్పటం సరైన పద్ధతి కాదన్నారు. జగనన్న కాలనీలో త్రాగునీరు, మురుగునీటిపారుదల, విద్యుత్ సౌకర్యం, రోడ్లు చెత్త తరలింపు తదితర మౌలిక వస్తువులు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ చిట్వేలు మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య, ఇండ్ల బాధితులు శివ. రమేష్,మల్లయ్య, నారాయణ, సంపూర్ణ, సంసమ్మ, నరసమ్మ,భారతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అధికారికి అంతిమ వీడ్కోలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఓబులవారిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వడ్డి మనోజ్ కుమార్ కు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ప్రభుత్వాధికారులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు, బరువెక్కిన కన్నీటి హృదయాలతో అంతిమ వీడ్కోలు పలికారు. అభిమాన అధికారిని కడసారి సూచేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనోజ్ కుమార్ వివాదరహితుడు తోటి అధికారులకు ఆదర్శంగా నిలిచారన్నారు. మాట్లాడుతూ మాట్లాడుతూ ఎమ్మెల్యే భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతం అయ్యారు.కోడూరు టౌన్ లోని నివాసం నుండి రెడ్డివారిపల్లి లోని వారి సొంత భూమి వరకు అంతిమ యాత్ర కొనసాగింది.అక్కడ అంత్యక్రియలు పూర్తి చేశారు. ద్వజారెడ్డి, హరికృష్ణ రెడ్డి, విష్ణుతేజరెడ్డి, రమేష్ బాబు, కిషోర్, తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్, పందేటి జనార్దన్ రాజు, కొరముట్ల చంద్రశేఖర్, శ్రీరామ్ వినోద్,సింగమాల వినోద్ ఖన్నా,కొర్లకుంట శంకర, తుమ్మల సురేష్,ఎడుక మహేష్,మారే వెంకటయ్య, తుమ్మల మత్తయ్య, అధికారులు, తదితరులు అన్ని ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పాలనలో ఇంటింటా సంక్షేమ లబ్ది

విశాలాంధ్ర- గాలివీడు:జగన్ పాలనలో అర్హులం దరికీ సంక్షేమ ఫలాలు అందుతుండడం వల్ల ఇంటింటా సంతోషం ఉందని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు,ఎంఎల్ఏ గడికోటశ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం గాలివీడు మండలం గుండ్లచెరువు గ్రామంలోని రెడ్డివారిపల్లె, గుండ్లచెరువు, హరిజన వాడ,కడియాలవాండ్ల పల్లె,దుగ్గన వారిపల్లె, మోపూరివాండ్లపల్లెలలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్ర మాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులుతో కలసి ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ అమలుచేస్తున్న వైయస్సార్ ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి ,వైయస్సార్ చేయూత, పెన్షన్ పెంపు ,ఫీజు రియంబర్స్మెంట్ , యువతకు ఉపాధి, వైయస్సార్ ఆసరా, బీసీ సంక్షేమం నాయి బ్రాహ్మణులు, టైలర్లు రజకులకు ఆర్థిక సహాయం, మత్స్యకారుల చేయూత, చేనేత కార్మికులకు చేయూత కాపు నేస్తం వంటి కార్యక్రమాలు ఆయా లబ్దిదారులకు అందుతున్నాయా అంటూ ఇంటింటా లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. గుండ్లచెరువు హరిజనవాడలో నాగేశ్వరమ్మ తన కుమారుడు రెడ్డికిరణ్ కు పుట్టుకతోనే వికలాంగుడని,పెన్షన్ మంజూరు చేయించాలని ఎంఎల్ఏ ని కోరగా,పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి,వైస్ ఎంపీపీ మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఎస్.కె ఖాదర్ మోహిద్దీన్,సర్పంచ్ లు ఉమా ప్రభాకర్, ఉమాపతి రెడ్డి,చెన్న కేశవ రెడ్డి,చింతం రెడ్డి జానకమ్మ,, ఎంపీటీసీలు చంద్ర ప్రకాష్ రెడ్డి, చిన్న రెడ్డి రాష్ట్ర వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మా అమర్నాథ్ రెడ్డి,చింతం రెడ్డి రామాంజుల్ రెడ్డి,మద్దిరాల భానుమూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోళ్లమడుగు మంచినీటి పథకం పూర్తయ్యేనా ....?

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు రోళ్లమడుగు నీటి పథకం కోసం 56 కోట్లతో ఎంతో ఆర్భాటంగా అప్పటి కలెక్టర్ సత్యనాయణ, రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డిలు 2018 సంవత్సరంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేశారు. అయితే మొదటి సంవత్సరంలో శరవేగంగా పనులు జరిగాయి. దీంతో మండల ప్రజలకు మంచినీటి కొరత ఇకపై ఉండదని అనుకున్నారు. అర కోరగా రోళ్లమడుగు మంచినీటి పథకం పనులు ఆగిపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలం వచ్చిందంటే చాలా గ్రామాల ప్రజలు తాగేందుకు మంచినీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇక మూగజీవుల పరిస్థితి చెప్పనవసరం లేదు. రోళ్లమడుగు సమీపంలోని బాహుదానదిలో నుండి సుండుపల్లి మండలానికి మంచి నీరు అందించేందుకు బావుల నిర్మాణం ఫుట్వేర్ వంతెన సానిపాయి ఘాట్లలో నీటి సంప్ నిర్మాణాలు పూర్తి అయి పోవడంతో పాటు సుమారు 17 కిలోమీటర్ల మేర పైపులైన్లను కూడా పూర్తి అయింది. అయితే మరి కొన్ని కిలోమీటర్లు పూర్తి కావాల్సి ఉంది. ఇదిలా ఉంటే మండల వ్యాప్తంగా ఓవర్ హెడ్ ట్యాంకులు అరకొరగా నిర్మించారు. అదలవి అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. మండల ప్రజలు దురు చూపులు మాత్రం ఆగడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు మండలంపై ప్రత్యేక శ్రద్ధ వహించి రోళ్లమడుగు మంచినీటి పథకాన్ని పునఃప్రారంభించాలని త్వరతగతిన పూర్తి చేసి వచ్చే ఏడాదికైనా నీటి సమస్యను లేకుండా చూడాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మునుపటి సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షాలు బాగా పడుతుండటంతో నీటి సమస్య కొంచెం తగ్గిందనే చెప్పొచ్చు. అయితే శాశ్వతంగా మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు చేపట్టిన రోళ్లమడుగు మంచినీటి పథకాన్ని పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. రాజంపేట శాసనసభ్యులు మండలాని కొచ్చిన ప్రతిసారి ప్రజలు గుర్తు చేసినప్పుడల్లా తొందరలో పూర్తి చేస్తామని తొందర్లో పనులు ప్రారంభిస్తామని చెబుతుంటారు. ఆ మాటలు నీటి మూటలు గాని మిగిలిపోతున్నాయి. ఏది ఏమైనా తొందరగా పునః ప్రారంభించాలని ఆశిద్దాం.

28న ప్రజా ప్రదర్శనకు తరలిరావాలి

విశాలాంధ్ర-తొండూరు: ఈ నెల 28వ తేదీన కర్నూలు జిల్లా సిద్దేశ్వరం వద్ద ఏర్పాటు చేయనున్న ప్రజా ప్రదర్శనకు తరలిరావాలని ఉపాధ్యాయ సామాజిక విశ్లేషకులు ఓబులరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమ నికర జలాల కోసం అలాగే రాయలసీమ ప్రజల ఆకాంక్ష మేరకు సాగునీటి ఆవశ్యకత తెలియజేయాల్సిన నేపథ్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేయుచున్నారన్నారు. ముఖ్యమంత్రి సీమకు సాగునీటి వనరుల విషయమై సభ ఏర్పాటు చేస్తున్నారన్నారు. సీమ ఉద్యమ కారులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి నాయకత్వంలో సంగమేశ్వర ం సిద్దేశ్వర వద్ద ప్రజా ప్రదర్శన చేయాలని నిర్ణయించడంతో సిద్దేశ్వరం బ్రిడ్జి కం బ్యారేజి నిర్మాణానికి ప్రాధాన్యత పెరిగిందన్నారు. నీరు ప్రజలందరికీ సమాన హక్కులు ఉన్న ఆస్తి అని. పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశ్ జీవనాడి అయితే సిద్దేశ్వర బ్రిడ్జి కం బ్యారేజి రాయలసీమకు జీవనాడి అవుతుందన్నారు. కావున సంగమేశ్వర సిద్దేశ్వర వద్ద 28 వతేదీన జరిగే ప్రజా ప్రదర్శనకు రాయలసీమ 8 జిల్లా లనుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి రావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఘనంగా ఒంటిగారి రామసుబ్బన్న 23వ వర్ధంతి

విశాలాంధ్ర - కమలాపురం, వీరపునయనిపల్లె : ఘనంగా ఒంటిగారి రామసుబ్బన్న 23వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ సంగమేశ్వర విద్యాసంస్థల అధ్యాపకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు నిర్వహించారు. ఒంటిగారి సుబ్బానాయుడు తనయుడు ఒంటిగారి సుధీర్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో తెల్లవారుజామునే ఒంటిగారి రామ సుబ్బన్న ఘట్టం వద్ద ఘనంగా కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1968 సంవత్సరంలో న్యూఢిల్లీ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వారి చేతుల మీదుగా నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును అందుకున్నారన్నారు. అనంతరం శ్రీ సంగమేశ్వర ఉన్నత విద్య సంస్థలో విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఉన్నత స్థానాలను అధిరోహించారని వారు అన్నారు. ఒక విద్య దాతగా శ్రీ సంగమేశ్వర విద్యాసంస్థల వ్యవస్థాపకులు వారి జ్ఞాపకాలు చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు విశ్రాంతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీట సర్పంచ్ ఈశ్వరయ్య

విశాలాంధ్ర-రాజంపేట : గ్రామాభివృద్దే తన లక్ష్యమని ఊటుకూరు సర్పంచ్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఊటుకూరు గ్రామపంచాయతీ లో గల వెంకటరాజంపేటలో గత కొంతకాలంగా మోటారు పనిచేయక ప్రజలు నీటి సమస్యతో అలమటిస్తున్నారు. గ్రామపంచాయతీలో నిధులు లేకపోయినా తన సొంత నిధులు ఖర్చు చేసి వెంకటరాజంపేట గ్రామంలో ఆదివారం రెండు కొత్త మోటర్లను సర్పంచ్ ఈశ్వరయ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు నచ్చి రాజకీయ ప్రవేశం చేయడం జరిగిందని., ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లడం జరుగుతోందని తెలియజేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులకు రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి మడమ తిప్పని జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలను సజావుగా కొనసాగిస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ పంచాయతీ కార్యదర్శి బాలకుమార్, స్థానిక నాయకుల సహకారంతో గ్రామపంచాయతీలో నీరు, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనలో రాజీలేకుండా కృషి చేయడం జరుగుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సహాయకులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వింతలు రైతు భరోసా కేంద్రాల గురించి చెబితే ఉలిక్కిపడుతున్న వైసిపి నాయకులు: టిడిపి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని టిడిపి కార్యాలయం నియోజకవర్గ రైతు అధ్యక్షుడు చాపాటి ప్రభాకర్ రెడ్డి మండల రైతు అధ్యక్షుడు రవీంద్రా రెడ్డి లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వింతలు రైతు భరోసా కేంద్రాలు గురించి చెబితే ఉలిక్కిపడుతున్న వైసిపి నాయకులు అని అన్నారు. నియోజకవర్గం లోని రైతు భరోసా కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేయుటలేదు అన్నందుకు స్థాయి హెూదా గురించి మాట్లాడిన ఆ పార్టీ నాయకులకు నియోజకవర్గ రైతు అధ్యక్షుడు చాపాటి ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉన్నది ఉన్నట్లు మాట్లాడడమే మాకు తెలుసని, కానీ అబద్ధాలు చెబుతుంటే స్థాయి భేదాలు మేము చూడం అని తెలిపారు. ఎవరి హెూదా ఏమిటో తెలుసుకోలేని అవివే కులం కాదని అన్నారు. మీ ప్రభుత్వం నిజంగా రైతుల పక్షపాతి రైతుల శ్రేయస్సు గురించి ఏమి చేయడానికి అయినా మేము సిద్ధం అనుకుంటే నియోజక వర్గంలోని రైతు భరోసా కేంద్రాల్లో రైతుల కోరిన నాణ్యమైన విత్తనాలు, నాణ్యమైన పురుగుమందులు నాణ్యమైన ఎరువులు యంత్ర పరికరాలు అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలని కోరారు. ఈప్రభుత్వం ఏర్పాటు నాలుగు సంవత్సరాల పూర్తయిన ఇంతవరకు ఒక్క ఎకరానికి డ్రిప్పు కానీ ఒక రైతు కూడా యంత్ర పరికరాలు గాని, ఇన్సూరెన్స్ కానీ కనీసం పండిన ధాన్యం వర్షానికి తడవకుండా ఒక టార్పాలిన్ పట్ట కానీ మీ రైతు భరోసా కేంద్రం ద్వారా పంపిణీ చేశారు అని వారు ప్రశ్నించారు. త్వరలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని అఖిలపక్షం మీ ప్రపంచ వింతలు రైతు భరోసా కేంద్రాలు సందర్శించడానికి , అందులోని మాయలు, వింతలు ,ప్రతి గ్రామంలోని రైతుకు తెలిసేటట్లు కార్యాచరణ రూపొందిస్తాం అన్నారు. తప్పకుండా రాబోవు ప్రజాక్షేత్రంలో రైతులు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, సిహెచ్ సి మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, అబ్దుల్ నబీ, మండల నాయకులు రమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

25న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఈ

నెల 25న కలెక్టర్ కార్యా లయం వద్ద చేపట్టనున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శినర్సింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మున్సిపల్ కార్యాలయం వద్ద గోడ పత్రికలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం, విశాఖ ఉక్కును పరిరక్షించుకుందామన్నారు. బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ధ్వంసం చేయడంలో భాగంగా మోడీ ప్రైవేటీకరణ విధానాలు ఆదాని అంబానీలకు లబ్ధి చేకూర్చేందుకు లాభాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేందుకు తహతహ లాడుతున్నారని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఈనెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే దీక్షను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

దక్షిణ కాశీగా పుష్పగిరి క్షేత్రం అభివృద్ధి

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం కేంద్ర పరిధిలోని వల్లూరు మండలంలోని దక్షిణ కాశిగా పేరుపొందిన పుష్పగిరి క్షేత్ర అభివృద్ధి పూర్వ వైభోగం కోసం జగన్మత మారమ్మ ధర్మకర్త సట్టి భారవి భాస్కర్ శ్రీరామరాజ్యం హిందుత్వం చైతన్య వేదిక వ్యవస్థాపకుడు అంబాబత్తుల అండ కోదండ రాముడు తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం జగద్గురువులు విద్యా శంకర భారతి స్వామి వారికి వినతి పత్రం అందజేశారు అన్నారు. పుష్పగిరి క్షేత్ర వైభవం లో భాగంగా పుష్పగిరి గిరి ప్రదక్షణను పునః ప్రారంభించాలని తెలిపారు. వంతెన నిర్మాణము, ఔషధ మొక్కల పెంపకం, మొదలగు నాలుగు పేజీలతో కూడిన వినతి పత్రంలో పొందుపరిచామని వారు అన్నారు. స్వామి వారు సానుకూలంగా స్పందించారు. ఘనంగా ఆయనను సత్కరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పేద ప్రజల కోసం వుండే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాయచోటి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అక్కడికి వచ్చే రోగుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం తగదని తక్షణమే జిల్లా ఉన్నత స్థాయి అధికారులు చొరవ తీసుకొని అన్ని వేళల రోగులకు చికిత్స అందించే విధంగా చూడాలని అన్నారు. జిల్లా నలుమూలల నుంచి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రోగులు వస్తున్నారని, అక్కడ 24 మంది డాక్టర్లు ఉన్నప్పటికి ఆదివారం వేళలో సమయానికి డాక్టర్లు ఉండకపోవడం వల్ల చికిత్స కోసం వచ్చిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారుజిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయినప్పటికీ సమయానికి డాక్టర్లు రావటం లేదని రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సరైన సేవలు అందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత స్థాయి అధికారులు చొరవతీసుకొని సమయపాలనలో వైద్యులు ప్రజలకు అందుబాటులో వుండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జోకేశ్వర్ పాల్గొన్నారు.

పారదర్శకంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్ష: ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లాలో ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షలు పారదర్శకంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. కడప, ప్రొద్దుటూరు కేంద్రాలలో మొత్తం 36,534 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 33,032 మంది హాజరైనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. 3502 మంది గైర్హాజరు అయ్యారని ఎస్పీ తెలిపారు. పరీక్షకు హాజరైన వారిలో 26,997 మంది పురుష అభ్యర్థులు కాగా 6,035 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారని ఎస్పీ వివరించారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత గిరిజన నేతలు డిమాండ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సబ్ ప్లాన్ చట్టాన్ని ఏపీ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పోరాట సమితి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని స్థానిక ఎన్జీవో హెూం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మండెం సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎస్ నరసింహులు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, పౌరహక్క సంఘం నాయకులు అడ్వకేట్ రెడ్డయ్య, భారత నాస్తిక సమాజం రాయలసీమ కన్వీనర్ పల్లం తాతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప,బంజారా నగరి బేరి జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ, జనసేన మహిళా అధ్యక్షురాలు రెడ్డి రాణి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుమిత్ర,దళిత మిత్ర జిల్లా అధ్యక్షులు కిషోర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మనోహర్, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురేష్ మాదిగ,మాట్లాడుతూ..రాష్ట్రంలోని దళిత గిరిజన సంఘాలు వామపక్ష పార్టీలతోపాటు విశ్రాంత దళిత ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్ల సహకారం మద్దతుతో ఎన్నో పోరాటాలు ఆందోళనలు చేసిన ఫలితంగా 2013లో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించుకోగలిగామని తెలిపారు. అలా ఉద్యమాల ద్వారా సాధించుకున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టకాల పరిమితి 2023 జనవరి 23 తో ముగుస్తున్నదని తెలిపారు. ఈ పదేళ్ల కాల పరిమితితో కూడిన ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని దళిత గిరిజన ప్రజల అభివృద్ధి ఏమాత్రం ముందుకు సాగలేదని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం యొక్క లక్ష్యం నెరవేరు నందున చట్టాన్ని యధావిధిగా కొనసాగించాల్సిన అవసరాన్ని వివరించారు. అందులో భాగంగానే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు సైతం.. 41 ఏ నోటీసులు ఇచ్చి కేసును నిర్వీర్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీలకు తీవ్ర ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. 75 సంవత్సరాల సుదీర్ఘ భారతావనిలో స్వాతంత్రం వచ్చినప్పటికీ కూడా ఎస్సీ, ఎస్టీల పైన ఇప్పటికి అనేక రకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లనే తొలగించేటువంటి కుట్ర భారత దేశంలో ప్రభుత్వపెద్దలు పన్నుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి వ్యతిరేక విధానాల పట్ల ప్రతి ఒక్క దళిత గిరిజన బిడ్డ కదలి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళా అధ్యక్షురాలు రెడ్డి రాణి, మహిళా సమాఖ్య సుమిత్ర, శివాజీ, వినోద్ నాయక్, అశోక్, రామకృష్ణ, పాల్గొన్నారు.

దళిత గిరిజన పోరాట కమిటీ ఎన్నిక: రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం దళిత గిరిజన పోరాట కమిటీ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు.

వాణిజ్య సంస్థలకు దుకాణదారులకు పన్ను రేట్లపై ఉపశమనం: సర్పంచ్

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పంచాయతీ పరిధిలోని వాణిజ్య సంస్థలకు దుకాణదారులకు ఇదివరకు కొనసాగిస్తున్న పన్ను రేట్లనే కొన సాగించడం జరుగుతుందని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా వెల్లడించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కరోనా మహమ్మారి వ్యాధి వల్ల ప్రపంచ మొత్తాన్ని గడగడలాడించి ఆర్థిక మాధ్యాన్ని కుదేలు చేసిన మహమ్మారి కరోనాను దృష్టిలో ఉంచుకొని విపరీతంగా నష్టపోయిన సంస్థలకు దుకాణాలకు వ్యాపారాలకు వ్యాపారస్తులకు ఎలాంటి పనురేట్లను పెంచకుండా యధావిధిగా పాత పద్ధతి రేట్లనే కొనసాగించే విధంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, ఆదేశాల మేరకు వారి సూచనల మేరకు పంచాయతీ పరిధిలోని పన్ను రేట్లనును పాత పద్ధతిలోనే కొనసాగించేటట్లు నిర్ణయించడం జరిగిందని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు. ఈ బృహత్తర అవకాశాన్ని పీలేరు పంచాయతీ పరిధిలో ఉండే వాణిజ్య సంస్థలు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించి కరపత్రాలు ముద్రించారు. వీక్లీ మార్కెట్లో చేపల విక్రయదారుల కోసం గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించమని తెలిపారు. చిత్తూరు,తిరుపతి రోడ్లలో వీధి లైట్లు ను ఏర్పాటు చేశామని తెలిపారు.

నవోదయకు ఉచిత కోచింగ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గ్రామీణ ప్రాంతాల్లో 5 తరగతి చదువుతూ నవోదయ పరీక్షకు ఆన్లైన్ చేసుకున్న విద్యార్థులకు నవోదయ పాఠశాలల్లో ప్రవేశ పరీక్షకు ఉచిత కోచింగ్ ఇవ్వడానికి ఏర్పాటు చేసినట్లు వర్షిత సైనిక్ నవోదయ కోచింగ్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ నిర్వాహకులు ఉమ్మనేని కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని విజయ వాణి స్కూల్ నందు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నవో దయ కోచింగ్ తీసుకునే విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనుభవజ్ఞులైన అధ్యా పకులచే తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలకు 9885043696 సంప్రదిం చాలన్నారు.

ఉక్కు పరిశ్రమను పట్టించుకోని సీఎం

నియోజకవర్గ టిడిపి ఇంచార్జి భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు సమీపంలోఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని భూమిపూజా చేసి నిర్మాణాన్ని సీఎం జగన్ పట్టించుకోలేదని జమ్మలమడుగు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి, రమణ రెడ్డిలు ఆరోపించారు.ఆదివారం ఉదయం మండల పరిధిలోని దొమ్మర నంద్యాల గ్రామంలో 'ఇదేం కర్మ- మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నేతలు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డిమాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి , జమ్మలమడుగు నియోజకవర్గ పరిశీలకులు మద్దూరు రామ కృష్ణ లకు ,స్థానిక టీడీపీ నేతలు,కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ, పూలమాలవేసి,శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రవేశించగానే సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం యువకులు, నాయకులతో కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భూపేష్ను ఎమ్మెల్యేగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు భూపేష్, నారాయణ రెడ్డి, రమణ రెడ్డి, రామకృష్ణ మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న స్టీల్ ప్లాంట్ పూర్తి చేస్తామని చెప్పి నిరుద్యోగులకు మోసం చేసిందని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రము అభివృద్ధి చెందలంటే చంద్రబాబు వల్లే సాధ్యపడుతుందని అన్నారు. రాష్ట్రములో పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందలేదని తెలిపారు. కరెంటు చార్జీలను, బస్సు చార్జీలను, ఇంటి పన్నులను, పెంచిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు, ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మండల కన్వీనర్ ధన్నావాడ పాపిరెడ్డి ,భూషి రెడ్డి, తులసి రెడ్డి, ఖాదర్, సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి,ఖాద్దర్ రామయ్య,చైతన్య, దిలీప్, ప్రసాద్,గిరి,ప్రసాద్, ఆదినారాయణ,సయ్యద్ నబీ, గిరి, హుస్సేన్ పీరా, సుధాకర్, నాగలక్ష్మీనారాయణ, ఇమామ్ హుస్సేన్, రసూల్, విజయరాజు, నాగ రాజు, ఒగ్గు శివ,ఇమామ్ హుస్సేన్, సల్మాన్, .శేఖర్, గౌస్ నూర్, జింకా శంకర్, గౌస్ పీర్, శివుడు, మంగలి లక్ష్మి నరసయ్య, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వేగంగా ప్రగతి సాధిస్తున్న కోఆపరేటివ్ బ్యాంకు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కడప జిల్లా శాఖ మహాజనసభ ఆదివారం కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కేంద్ర కార్యాలయము నందు నిర్వహించారు. ఏపీ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సలహాదారు వై.ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి రాజేంద్ర కుమార్ ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ వి రాధాకృష్ణమూర్తి టి రామారావు ప్రధాన కార్యదర్శి కె వి ఎస్ రవికుమార్ హాజరయ్యారు. రాధాకృష్ణమూర్తి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చేసిన పోరాటాలు సాధించిన ప్రయోజనాలు సహకార బ్యాంకింగ్ వ్యవస్థ ప్రతిష్ట కోసం చేసిన కార్యకలాపాలను హాజరైన సభ్యులకు వివరించారు. అనంతరం బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణాధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ గత రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోనే వేగంగా ప్రగతి సాధించిన బ్యాంకుగా అభివృద్ధి చెందిందని, బ్యాంకు యొక్క రాణి బాకీలు 0.20శాతం మాత్రమే ఉన్నాయని బ్యాంక్ సుదీర్ఘ కాలం తర్వాత లాభాల బాట పట్టిందని ఉద్యోగులందరూ తమ వంతు కృషి చేయాలనిన్నారు.అనంతరం కార్యదర్శి గంటా నారాయణరెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా జరిగిన అసోసియేషన్ కార్యకలాపాలను నివేదికను సభ ముందు ప్రవేశపెట్టగా దానికి హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం రాబోవు మూడు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షులుగా సుధీర్ రెడ్డి కార్య నిర్వాహక అధ్యక్షులుగా చంద్రశేఖర్ కార్యదర్శిగా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా నరేంద్ర రెడ్డి, కోశాధికారిగా వెంకటేశ్వర్లు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

స్నేహం గొప్ప తనాన్ని చాటిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర- నందలూరు: నందలూరు మండల కేంద్రంలో ఐ.ఏ.యస్.ల స్కూల్ గా పేరు పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆదివారం 1983-87 లకు సంభందించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ రాష్ట్రాలల్లో,దేశాల్లో,స్థానికంగా వివిధ వ్యాపారా,వృత్తుల్లో స్థిర పడి నాడు చదువుకున్న ఎబిసి సెక్షన్ల మిత్రులు వారి కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మిత్రుల పరిచయం,ఆత్మీయ పలకరిపులు అనంతరం నాటి గురువులు సాంబయ్య, వెంకటసుబ్బయ్య, పుల్లయ్య,రామసుబ్బయ,చెంచు నాగయ్య, కుళాయి రెడ్డి, జె.సుబ్బారాయుడు, జయరామ రాజు గురువులను సైతం వేదిక పైకి ఆహ్వానించి పూలమాలలు,శాలువా, జ్ఞాపికలతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా 1983-87 బృందం తరపున తమ జ్ఞాపకార్థం హై విద్యార్థిని విద్యార్థుల కోసం దాదాపు 2 లక్షల రూపాయల విలువైన 60 డెస్కులను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి బహూకరించారు. ఈ పూర్వ విద్యార్థుల కార్యక్రమంలో మిత్రులు వారివారి రకరకాల ప్రతిభా పాటవాలను కనపరిచి వినోదాన్ని పంచారు. ఆద్యంతం ఆహ్లాద భరితంగా సాగిన ఈ కార్యక్రమంలో చివరిగా భావోద్వేగాలతో ఒకరికొకరు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కు డాక్టర్ అరిగే రాం ప్రసాద్, జి.వి. నరసయ్య,మునీర్ అహమ్మద్,దార్ల శ్రీనివాసులు ఆచారి. బి.నాగముని, నజీర్,మౌలా,నారప శెట్టివేణు, బాలాజీ,కమాల్, కిషోర్, లక్ష్మీ నరసయ్య, శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ కుమార్, పద్మజా, జ్యోతి, అరుణ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.